జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 26 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 163 బిఎన్ఎస్ఎస్ (144 - సెక్షన్) అమలు 48 గంటలు సైలెంట్ పిరియడ్
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్





నల్గొండ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27 న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 25-02-2025 సాయంత్రం 4 గంటల నుండి తేది 27-05-2025 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో యం.ఎల్.సి

# ప్రచారానికి తెర..
# ప్రలోభాలతో ఎర

- ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు
- తాయిలాలను తిరస్కరించాలి ఉపాధ్యాయ, అధ్యాపకులకు
- టిపిఎస్‌యుటీఎఫ్ పిలుపు








నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు నల్లగొండ జిల్లా ప్రాంత ఉపాధ్యాయులకు రూ 2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంంపారు. కొంద రు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ 1000, ఖమ్మంలో రూ 2000, మహబూ బబాద్ జిల్లాలో రూ 5000 పంపిణీ చేసినట్లు సమాచా రం. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ 2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయు లు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నామ ని.పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఆందోళన వివరాలు 7లో..

## నిర్లక్ష్యానికి 'సస్పెన్షన్' వేటు

- గుర్రంపోడు తాసిల్దార్ కిరణ్ కుమార్ సస్పెన్షన్
- సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయన్న కలెక్టర్
- ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని ఆదేశం
- ఆదేశాలు బేఖాతరు చేయడం వల్లే సస్పెన్షన్ నిర్ణయం




వివరాలు 8లో..

## భారత్ కు శాస్త్రవేత్తలను అందించాలి...

- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి
- ఘనంగా హాలియా పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు
- తెలుగు భాషంటే కారం... మమ కారం
- ఆస్కార్ అవార్డు గ్రహిత, గేయ రచయిత చంద్రబోస్
- దేశానికి ఐఏఎస్,ఐపీఎలను అందించాలి
- నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి




హాలియా,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి) నేటి విద్యార్థులే రేపటి భావి భారత శాస్త్రవేత్తలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. హాలియా పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు సోమవారం రాత్రి లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జానారెడ్డి,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారికి విద్యార్థులు అపూర్వ స్వాగతం వివరాలు 4లో..

# నాంపల్లి మండలంలో సర్వోత్తమ రెడ్డికి మద్దతుగా ప్రచారం


**నాంపల్లి,ఫిబ్రవరి,25(ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయుని నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి కి మద్దతుగా నాంపల్లి మండలంలోని పసునూరు, ముష్టిపల్లి, స్థానిక మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీలో ప్రచారం నిర్వహించారు. అధ్యాపక, ఉపాధ్యాయ సమస్యలు తీరాలంటే సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోగి లచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జాతీయవాదం తోడుగా స్ఫూర్తివంతమైన, నిజాయితీ గల నాయకుడైన సరోత్తంరెడ్డికి ఉపాధ్యాయులు మద్దతు తెలియజేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, పొలగోని శ్రీకాంత్, కామిశెట్టి శ్రీనివాస్ తదితులు పాల్గొన్నారు.

# యాదవుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం




**నార్కట్ పల్లి,ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ):** మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దిరాజు పెద్దమ్మల గుడి నిర్మాణానికి మాజీ చెరువుగట్టు ఆలయకర్త తనవంతు కానుక 25 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరివి శివరాం, తండు సైదులు, యాదవ సంఘం సోదరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి ని అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు, పగిడిపల్లి కి చెందిన రాచమల రాము,కిడ్నీ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని వారి ఆర్థిక పరిస్థితి,సరిగ్గా లేదని మాజీ ఎంపిపి తోటకూర వెంకటేష్ యాదవ్, భువనగిరి,నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వివరించగ వెంటనే స్పందించి, 5,50,000)ఎల్ ఓ,సి,ని బాధి తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్ ఎన్నిక



**నకిరేకల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని వాసవి కపుల్స్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా తేలుకుంట్ల రాజు శోబా రాణి, ఉపాధ్యక్షులుగా కందగట్ల బాలాజీ శ్వేత, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళ వెంకన్న హైమావతి, కోశాధికారిగా బ్రహ్మదేవర వేణు స్వప్న, ఎన్నికైనట్లు చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, మాజీ కార్యదర్శి, కోశాధికారులు వీరవెల్లి రఘునాథ్, బచ్చు శ్రీనివాస్, సభ్యులు ఉప్పల సంతోష్ కుమార్, పారేపల్లి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అస్మా పోల్ట్రీ చికెన్ ఫార్మ్ ఆధ్వర్యంలో 5 క్వింటాళ్లు ఫ్రీ చికెన్ పంపిణి

## బర్డ్ ఫ్లూ లేదు నిర్భయంగా చికెన్ తినొచ్చు

## దాదాపు 5 క్వింటాళ్లు చికెన్ ఆరగించిన జనాలు





**భువనగిరి,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని భువనగిరి పట్టణం లోని ఎల్ బి నగర్ వద్ద ఉన్న అస్మా పోల్ట్రీ చికెన్,నిర్వాహకులు ఎండీ ఆమెర్ ఎండీ అబ్దుల్ హఖ్ ఆధ్వర్యంలో ఫ్రీ చికెన్ ఉచితం, ఉచితంగా అని ఎనౌన్స్ చేశారు.వ్యాపారులు. ఎంత మంది వచ్చినా బిర్యానీ పెడతాం.ఎంత మంది అయినా రావొచ్చు.అందరికీ బిర్యానీ మరియు చికెన్ ఫ్రై ఉంది అంటూ,ప్రకటించారు కొందరు వ్యాపారులు.అంతే జనం ఎగబడ్డారు.వేలాది మంది ఎల్బి నగర్ వద్ద ఉన్న అస్మా పోల్ట్రీ చికెన్ సెంటర్ తరలి వచ్చారు.కోడి కూర చికెన్ బిర్యానీ చికెన్ ఫ్రై ని ఆరగించారు.జంట్స్ అని లేడీస్ అని లేదు.అందరూ క్యూ కట్టారు.గంటల తరబడి క్యూలో ఉండి మరి చికెన్ ప్లేట్లు తీసుకొని ఎగబడటంతో స్వల్పంగా తొక్కిసలాట జరిగింది. అయినా తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ భయపె డుతోంది. బర్డ్ ఫ్లూ భయంతో,జనం చికెన్ తినటమే మానేశారు.సారీసారీ కొనుక్కుని తినటం




మానేశారు.అదే ఫ్రీ అంటేబర్డ్ ఫ్లూ లేదూతొక్కా లేదు ఎగబడి. ఇరగబడి మరీ తినేశారు.అవును. బర్డ్ ఫ్లూనా తొక్కనా అంటూ జనం వందలాదిగా వేలాదిగా తరలి వచ్చారు.ఫ్రీగా పెట్టిన చికెన్ కొరికి కొరికి తినేశారు. ఎంజాయ్ చేశారు.చికెన్ పీసులను నిమిలి నమిలి మింగేశారు.నిజం బర్డ్ ఫ్లూ, ఉన్నా కూడా వీళ్ల దెబ్బకు అది చచ్చి ఉంటుంది అంటూ పబ్లిక్ సెటైర్లు వేసుకోవటం విశేషం.

# వినియోగదారుల చట్టం గురించి పల్లె ప్రజలకు సంఘాలు అవగాహన కల్పించాలి

## - జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25, ( ప్రజాజ్యోతి ):-** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వినియోగదారుల రక్షణ చట్టం - 2019 గురించి అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాలు కృషి చేయాలని, చైతన్య పర్చాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రతిస్పందన వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ సంఘాలు పట్టణాల్లో, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. వస్తువు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కొన్న ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని, నాణ్యతలో సేవలో లోపాలున్నట్లయితే వినియోగదారుల పోరానికి ఫిర్యాదు చేయాలని కోరారు. సంఘం అధ్యక్షుడు చీతిరాల సాంబశివరావు మాట్లాడుతూ వినియోగదారుడు వస్తువులు కొనేటప్పుడు తగు జాగ్రత్త వహించాలని ధరలు తూకము తోపాటు నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన వస్తువుకు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, నల్గొండ జిల్లా వినియోగదాల సంఘాల అధ్యక్షుడు హిమగిరి, ఏలే వెంకటేశ్వర్లు, గురవయ్య, పూర్ణచంద్రరావు, గోళ్ళ రంగయ్య పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి లో స్వపరిపాలన దినోత్సవం



**నకిరేకల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా పలు హోదాలలో అభినయించి పలువురి ప్రశంసలు పొందారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఏ.గౌతమి, నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్. మహా శ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా డి. శర్వాణి, పాఠశాల కరస్పాండెంట్ గా కే. సృజన, అదేవిధంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా, వ్యాయామ ఉపాధ్యాయులుగా, క్లర్కుగా ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి పాత్రలలో చక్కని ప్రతిభ కనబరిచి అందరిని అలరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు డాన్సులు, పాటలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మారుపాక నరసయ్య వ్యవహరించి చిన్నారులను, వారి అభినయాన్ని మెచ్చుకొని వారిని అభినందించారు. ఆయా పాత్రలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

- దేవలమ్మ నాగారం, కైతపురం చెరువులను సందర్శించిన అధికారులు
- అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు
- ఇరిగేషన్ డిఈ రాజవర్ధన్ రెడ్డి, ఏఈఈ పృద్వి






ప్రజాజ్యోతి
23 Feb 2025 - Page 1

యథేచ్ఛగా..
చెరువు మట్టి తరలింపు
- రాత్రికి రాత్రే ఇటుక బట్టీలకు అక్రమ రవాణా
- ఆదాయానికి గండి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి )** యదేచ్ఛగా చెరువు మట్టి తరలింపు పై శనివారం ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్ అధికారులు డిఈ ఎం. రాజవర్ధన్ రెడ్డి, ఏఈఈ పృద్వి లు స్పందించారు. మంగళవారం దేవలమ్మ నాగారం, కైతపురం చెరువులను సందర్శించి, మట్టి తీసిన ప్రాంతాలను పరిశీలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ ఎం. రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..అనుమతి లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా మట్టి దందా చేస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరిగితే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పోలింగ్ బూత్ లలో వెబ్ కెమెరా నిఘా
- కేంద్రాలను పరిశీలించిన సెక్టోరల్ ఆఫీసర్ హరిబాబు, సిఐ నాగార్జున




**మిర్యాలగూడ,ఫిబ్రవరి 25, ( ప్రజా జ్యోతి ):**వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు మిర్యాలగూడ పట్టణంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సెక్టోరల్ ఆఫీసర్ మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు తెలిపారు. మిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, జిల్లా పరిషత్ బకాల్ వాడి హైస్కూల్లో గల పోలింగ్ కేంద్రాన్ని పట్టణ సీఐ నాగార్జున తో కలిసి సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కెమెరా నిఘా తోపోలింగ్ జరగనుందని ఆయన తెలిపారు. బాలిక ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం ( పిఎస్ నెంబర్ 181) లో 355 మంది ఓటర్లు,బకాల్ వాడి హైస్కూల్ పోలింగ్ కేంద్రం (పిఎస్ నెంబర్ 182) లో 456 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ఈనెల 27న జరగనున్న పోలింగ్ లో వినియోగించుకోనున్నారని తహసిల్దార్ హరిబాబు తెలిపారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒకరు మైక్రో అబ్జర్వర్ తోపాటు ఇద్దరు అధికారులు మరో ఇద్దరు సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు. దామచర్ల మండల కేంద్రం లోని పోలింగ్ కేంద్రం (పిఎస్ నెంబర్ 183) లో 56 మంది ఓటర్లు, అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం (పిఎస్ నెంబర్ 184) లో 8 8 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వేములపల్లి మండలంలో 45 మంది ఓటర్లు, మాడుగులపల్లి మండలంలో 32 మంది ఓటర్లు, త్రిపురారం మండలంలో 77 మంది ఓటర్లు, నిడుమనూరు మండలంలో 49 మంది ఓటర్లు, హాలియా ( అనుముల) మండలంలో 91 మంది ఓటర్లు, పెద్దవూర 103 మంది ఓటర్లు, తిరుమలగిరి సాగర్ మండలంలో 42 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రలవద్ద పోలీస్ భారీ బందోబస్తు పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.వారి వెంట దామరచర్ల తహసీల్దార్ జవహర్ లాల్ వున్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించాలి

- బహుజనుల మద్దతు పూల రవీందర్ కె
- అన్ని ప్రజాసంఘాలు పూల రవీందర్ వైపే
- ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ కుమార్



**నల్గొండ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ సమస్యలు తెలుసుకొని ఉపాధ్యాయుల కోసం వారి సంక్షేమమే ధ్యేయంగా గతంలో పని చేసినటువంటి అనుభవజ్ఞులు ఎమ్మెల్సీ పూల రవీందర్ అని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కట్టెల శివ కుమార్ అన్నారు.ఎస్సీ ఎస్టి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో పూల రవీందర్ ని గెలిపించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు అన్ని ప్రజా సంఘాలు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మరియు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆల్ జాక్టో బలపరిచిన వ్యక్తి పూల రవీందర్ అని వారికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన ప్రజలంతా ఏకమై పూల రవీందర్ ని అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 25000 టీచర్లు, లెక్చరర్స్ అందరు కూడా కాన్సిరాం అంబేద్కర్ పూలే ఆదర్శాలతో ని మన ఓటు మనమే వేసుకొని బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని రాజ్యాధికారమే లక్ష్యంగా పూల రవీంద్ర ను గెలిపించి మండలి కి పంపించి బహుజనులు అంతా ఐక్యత చాటుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్,రాష్ట్ర కార్యదర్శి సురేందర్ నాయక్ ,జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి ,స్టీరింగ్ కమిటీ సభ్యులు చిత్రం శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి పరశురామ్ నాయి, బాలాజీ నాయక్ ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విజయ పథకాలను సాధించిన గాంధీజీ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన ఎస్సై వెంకన్న గౌడ్



**చండూరు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** చండూరు పట్టణ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంగళవారం రోజు కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి, పతకాలు సాధించిన విద్యార్థులకు స్థానికులు ఎస్.ఐ. నర్సింగ్ వెంకన్న అభినందనలు తెలియజేశారు. ఆదివారం నాడు నల్లగొండ పట్టణం లోని శివాంజనేయ గార్డేన్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ వారియర్స్ కప్– 2025 లో చండూరు గాంధీజీ పాఠశాల విద్యార్థులు ఏకాంగా పది బంగారు పథకాలు, ఏడు రజత పథకాలు, 7 కాంస్య పథకాలు, మరియు 4 ప్రశంస పథకాలు సాధించి విజయ దుందుభి మ్రోగించారు. బంగారు పథకాలను సాధించిన విద్యార్థులు శ్రీనిధి, ఓం, ఐశ్వర్య, చక్రధర్, అభినయ్, లలిత్ కిషోర్,విజయ్ కాంత్ లు, వెండి పథకాలు సాధించిన విద్యార్థులు సహస్ర, దినేష్, చరణ్, అభినవ్, గోపిలతలు, కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు దినేష్, గోపిలత, తేజస్విని, లలిత్ కిషోర్, త్రినాధ్, ఆశ్రిత, విజయ్ కాంత్ లు వున్నారు. విజేతలైన విద్యార్థులను చండూరు ఎస్సై నర్సింగ్ వెంకన్న బహుమతుల ను, మెడల్స్ ను, సర్టిఫికెట్లను అందించి, అభినన%శీ%దించారు. ఈ సందర్భ గా ఎస్సై మాట్లాడుతూ ఈ విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించి చదువుకున్న పాఠశాలకు, పుట్టిన గ్రామానికి మరియు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసు లు మాట్లాడతూ కరాటే శారీరక దృఢత్వానికీ , మానసిక వికాసానికి దోహద పడు తుందని, ప్రతి విద్యార్థి అంకిత భావంతో కరాటేను నేర్చుకొని రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్, గణేష్, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 27న ప్రత్యేక సాధారణ సెలవు

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 27 న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగి ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకు నేందుకుగాను, ఈ నెల 27న ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో రిజిస్టర్డ్ ఓటర్లకు ఇది వర్తిస్తుందని, వారు ఓటు వేసేందుకు గాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ రోజున ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ, అలాగే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వారి వారి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆమె కోరారు.

# గుండెపోటుతో ...వ్యక్తి మృతి



**తుంగతుర్తి,ఫిబ్రవరి 25,(ప్రజా జ్యోతి)**గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ..తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కటకం వెంకన్న(55) గత కొన్ని సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో రాణిస్తున్నాడు. రోజువారి భాగంలో తన ట్రాక్టర్ మెకానిక్ షెడ్డులో పనులు నిర్వర్తిస్తుండగా సాయంత్రం ఒక్కసారిగా ఛాతిలో నొప్పి రావడంతో కుప్ప కూలిపోయాడు. తక్షణమే చికిత్స కోసం హాస్పిటల్ తరలిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలో ప్రతి వ్యక్తితో పరిచయాలు ఉండడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్



**హాలియా,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)** నేటి నుంచి జరిగే శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం పేరూరు ఉత్సవాలకు వైభవంగా ముస్తాబైనది .మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన స్వయంభు సోమేశ్వరి దేవాలయాన్ని మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్ సందర్శించి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించి హర్షం వ్యక్తపరిచారు. దేవాలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం శాలువ కమిషనర్ ను సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్.వెంకట్ నారాయణ,దేవాలయ సిబ్బంది సాంబయ్య,ధర్మకర్తలు ఎడవల్లి రాంబాబు సునీత,దుండిగల నరసింహ,జానపాటి వెంకన్న,చిన్న బోయిన శ్రీనివాస్,పాండు నాయక్, సైదాచారి,గ్రామ పెద్దలు సీఐ ఆంజనేయులు,చెవ్వాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**హాలియా,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)** అనుముల మండల పరిధిలోని కాశివారి గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ గా చాంద్ బి జిల్లా విద్యాధికారిగా షేక్ జునైద్ మండల విద్యాధికారిగా షేక్ అప్సర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా షేక్ యాసిన్ లు వ్యవహరించి పలువురుని ఆకట్టుకున్నారు. అనంతరం ఒక్కరోజు పరిపాలనలో అనుభవించిన తమ అనుభూతులను తోటి మిత్రులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుర్రం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పల రేణుక,యాస వసంత విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాలి

- ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఓఆర్ఎస్ ద్రావణంతోపాటు, తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్






**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తన చాంబర్లో వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితిలో బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని, ఓఆర్ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాల వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు. సన్నని, వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు వాడటం, సూర్యరశ్మి తలపై తగలకుండా టోపీ, టవల్ వంటివి ధరించడం చేయాలని చెప్పారు. ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎక్కువగా వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ఓ ఆర్ ఎస్ ద్రావణంతోపాటు, తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. అలాగే ఐసిడిఎస్, ఇతర శాఖలలో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర డాక్టర్ ను సంప్రదించాలని, సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పొట్ల శ్రీనివాస్ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. డి సి హెచ్ ఎస్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# భారత్ కు శాస్త్రవేత్తలను అందించాలి...

**మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**
**ఘనంగా హాలియా పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు**
**తెలుగు భాషంటే కారం... మమ కారం**
**ఆస్కార్ అవార్డు గ్రహిత, గేయ రచయిత చంద్రబోస్**
**దేశానికి ఐఏఎస్,ఐపీఎలను అందించాలి**
**నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**








**హాలియా,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)** నేటి విద్యార్థులే రేపటి భావి భారత శాస్త్రవేత్తలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. హాలియా పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు సోమవారం రాత్రి లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జానారెడ్డి,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారికి విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు.అనంతరం వారు జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా మాజీ సీఎల్పీ నేత మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి దేశానికి భావిభారత శాస్త్రవేత్తలను అందించాలని సూచించారు. 2000ల సంవత్సరంలో హాలియా పబ్లిక్ స్కూల్ స్థాపించిన కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,25ఏండ్లుగా హాలియా పట్టణంలో పాఠశాల నిర్వహణలోనే కాదు,దేవాలయ నిర్మాణాల్లోనూ అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు.

**తెలుగు అంటే మమకారం... చంద్ర బోస్**

తెలుగు భాష ఎంతో గొప్పదని భాషలో మమకారం సహనం ఓర్పు పరీక్షలను తట్టుకోగలిగితే విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు ఆస్కార్ అవార్డు గ్రహీత రచయిత చంద్రబోస్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషల సినిమాలు ఆస్కార్ నామినేషన్లకు అర్హత సాధించినప్పటికీ అన్ని అవార్డులు పొందలేవని అన్నారు.90ఏండ్లలో ఇండియాలో ఆస్కార్ అవార్డుకు నోచుకోలేదని, అన్నారు.తెలుగు సినిమా ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు.తెలుగు భాష అంటే వేమన,పోతన,భద్రాద్రి రామన్న, మాగాణి,హైదరాబాద్ బిర్యాని అని,తెలుగంటే కారం మమకారమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఐఏఎస్, ఐపీఎస్,ఐఐటి,డాక్టర్లు,ఇంజనీర్లను అందించాలని సూచించారు, విద్యార్థి దశనుంచే కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.పాఠశాల చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాకునూరి నారాయణ గౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, గౌని రాజా రమేష్ యాదవ్,ఎంఈవో గుండా కృష్ణమూర్తి,సక్రు నాయక్,పాఠశాల డైరెక్టర్లు తడకమళ్ళ శ్రీనివాస్, ఉన్నం శ్రీనుబాబు,పేలపూడి బాలకృష్ణ,సక్రు నాయక్, ప్రధానోపాధ్యాయులు గోపీనాయర్, మోదాల రవీందర్,డేనిజా ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాన్ని చూసి భయపడవద్దు ...
# టెక్నాలజీ పై అవగాహన పెంచుకోండి...!

- స్టార్ హాస్పిటల్ సి ఇ ఓ భాస్కర్ రెడ్డి
- మిర్యాలగూడ లో మెగా వైద్య శిబిరం
- మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ,ఫిబ్రవరి 25, ( ప్రజాజ్యోతి ):** ప్రజలు రోగాలను చూసి భయపడద్దని, ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో అవగాహనతో ముందస్తు చికిత్సలతో ఎంతటి రోగనైనా ఎదుర్కోవచ్చున్నారు స్టార్ హాస్పిటల్ సీఈవో భాస్కర్ రెడ్డి. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్, రైస్ మిల్లర్స్ సంయుక్తంగా మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ సందర్భంగా ఆధునిక పరికరాలన్నీ అందుబాటులోకి వచ్చాయని గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు సైతం చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. రోగాల పట్ల అవగాహన లేమితో ప్రజలు నిర్లక్ష్యంగా ఉంటున్నారని, వ్యాధి ముదిరిన తర్వాత హాస్పటల్ చేరుకొని లక్షల రూపాయలు వృధా చేసుకుంటున్నారని అన్నారు. వీటి పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వేల రూపాయల ఖర్చు తో కూడిన పరీక్షలను ఈ మెగా క్యాంపు ద్వారా సామాన్యులకు ఉచితంగా చేయడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేద ప్రజల కోసం నిరంతరం తపిస్తూ ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని సామాన్యులకు తక్కువ రుద్దరులకే చేయాలని కోరడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే రైస్ మిల్లర్స్ పేద ప్రజల కోసం ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. పేరు మోసిన డాక్టర్లు వారికి ఉచితంగా పరీక్షల నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడమిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ , గుడిపాటి నవీన్, స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ కు చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిత,వంశీ, రామకృష్ణ ప్రసాద్,కళ్యాణ్ చక్రవర్తి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, మిల్లర్స్ కోశాధికారి చిల్లం చర్ల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీనివాస్( డైమండ్), లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు లింగయ్య, కార్యదర్శి వాస్తు మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు సలీం, గుండా గోపాలకృష్ణ, అనంతరెడ్డి, మురహరి, బి.ఎం. నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు, కార్యాలయాలకు పోలింగ్ రోజున స్థానిక సెలవు
### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిమిత్తం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, కార్యాలయాలకు స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల ఆయా విద్యాసంస్థలు, కార్యాలయాల అధిపతులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు గాను పోలింగ్ రోజున స్థానిక సెలవు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగించే ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలకు స్థానిక సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు




**వలిగొండ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):**జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యములో మంగళవారం రామన్నపేట ప్రాజెక్ట్, వర్కట్‌పల్లి సెక్టార్, టేకుల సోమారం అంగన్‌వాడీ కేంద్రం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు బేటీ బచావో బేటీ పఢావో ధశాబ్ధి ఉత్సవాల బాగంగా జిల్లా మహిళ సాధికారత బృందం మహిళలు కు అవగాహన కలిపిస్తూ తమ పిల్లల పాట్ల శ్రద్ధా వహేస్తు లింగ వివక్షత లేకుండ చూడాలని మరియు అత్యవసరమైన సమయంలో ఉపయోగ పడే టోల్ ఫ్రీ నంబర్ 181 మహిళల కు,1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ ఏ విధంగా సర్వీస్ చేస్తుందో.అదే విధంగా జన్మించిన చిన్నారి పేరు పైన మొక్కను నాటించడం జరిగింది.ఈ కార్యక్రమమ ంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్టు భార్గవి, నికిత, అంగన్‌వాడీ టీచర్ కె.దుర్గ, మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలి

- గతంతో పోలిస్తే అనేక మార్పులు వచ్చాయి
- కొంతమంది సంఘవిద్రోహ శక్తులు వైద్యులపై
-దురుసుగా ప్రవర్తిస్తున్నారు
- చట్టాన్ని ఎవరు వారి చేతిలోకి తీసుకోవద్దు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మాత, శిశు సంరక్షణ, ఇతర విభాగాల తనిఖీ





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కొన్ని కేసుల విషయంలో రోగులు, వారి సహాయకులు డాక్టర్లను, సిబ్బందిని పరుష పదజాలంతో దూషించడం వంటి సంఘటనలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా కాకుండా డాక్టర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆమె కోరారు.గతంతో పోలిస్తే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాత, శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, అంతేకాక సమర్థవంతులైన డాక్టర్లు ఉన్నారని, 24 గంటలు కాకుండా 48 గంటలు నిరంతరం పనిచేసేందుకు ఇక్కడ డాక్టర్లు సంసిద్ధులుగా ఉన్నారని అన్నారు. అంతేకాక ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని, సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, రేడియాలజిస్ట్ ను కూడా డిప్యూటేషన్ పై తీసుకోవడం జరిగిందని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత మంది సిబ్బంది ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు. అపారమైన సేవలు అందిస్తున్న డాక్టర్లకు,సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు కొన్ని కేసుల విషయంలో డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు జరిగాయని, అవి దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పి తోపాటు, ఆసుపత్రిని సందర్శించినట్లు తెలిపారు. ఎవరూ చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, విషయాన్ని అతి సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. గడచిన ఆరు నెలల నుండి ఆసుపత్రిలో చాలా మార్పులు వచ్చాయని, అందువలన ప్రజలు సంఘ వ్యతిరేక శక్తుల ప్రోత్సాహంతో ఎలాంటి దురుసు ప్రవర్తనకు పాల్పడకుండా, డాక్టర్లకు, సిబ్బందికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కొంతమంది కావాలని డాక్టర్లను, సిబ్బందిని వేదిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేయవద్దని ఆయన కోరారు. దేవరకొండలో సైతం ఇలాంటి సంఘటన జరిగిన సందర్భంగా కేసులు నమోదు చేయడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కావాలని రెచ్చగొట్టి దాడులు చేసే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం, అలాగే ప్రభుత్వ సంస్థల్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనల ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన సెక్యూరిటీ పై సమీక్షించడం జరిగిందని, ఇదివరకే ప్రభుత్వాసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోగులతో వచ్చిన వారు కాకుండా బయట వ్యక్తులు ఒక గుంపుగా వచ్చి ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఇకపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిఘాను తీవ్రతరం చేస్తామని, ఎవరైనా డాక్టర్లు, సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ అరుణశ్రీ, డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనం టాటా ఏసీ ఢీ

**- ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**
**- కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**ద్విచక్ర వాహనం టాటాఏసీ ఢీకొని ఒకరు మృతి చెంది మరొకరికి గాయాలైన సంఘటన కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ విజయవాడ కోదాడ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్లుగా పనిచేస్తున్న మంత్రి ప్రగడ కనకేశ్వర శర్మ (55) కుక్కడపు పుల్లయ్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై కొమరబండలోని ప్రభుత్వ పాఠశాలలో ఓ ప్రాజెక్ట్ పనిమీద వెళ్లి తిరిగి కోదాడకు వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని కొమరబండ రహదారిపై హైదరాబాద్ నుండి కోదాడకు వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొట్ట డంతో కనికేశ్వర శర్మ అక్కడక్కడ మృతి చెందాడు.. కుక్కడపు పుల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం హైదరాబా దులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.మృదేహాన్ని పంచనామా నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని సోదరుడు శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# గ్రామపంచాయతీ ట్యాంకర్ బోల్తా



**నడిగూడెం , ఫిబ్రవరి 25,ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని వేణుగోపాల పురం గ్రామంలో, గ్రామపంచాయతీ నీళ్ల ట్యాంకర్ బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మైనర్ బాలుడు ట్రాక్టర్ నడుపుతుండగా అతివేగంగా ట్రాక్టర్ నడపడం వల్ల ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదం సమయంలో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణ నష్టం తప్పిందని తెలిపారు...

# మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందిమల్ల నాగమణి రెడ్డి

**- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షురాలు**
**-సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి**
**- నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన నాగమణి రెడ్డి**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కందిమల్ల నాగమణి రెడ్డిని నియమించా రు. హైదరాబాదు లోని గాంధీభవన్ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతుల మీదుగా ఈ మేరకు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టత కోసం తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తానని తెలిపారు.మహిళా కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ తరపున అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు,భవనా లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావుకు , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీకి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురా లు గోపగాని మాధవి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మలక్ పేట యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు ప్రత్యేక వైద్య సేవలు

**- ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్యం**
**- ఎంఆర్ లినాక్ వంటి అత్యధిక రేడియేషన్ యంత్రాలతో చికిత్స**
**- సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ నివాళిక**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):**హైదరాబాద్ లోని మలక్ పేట యశోద ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాలిక,హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు హోటల్ లో మలక్ పేట యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నివాలిక మాట్లాడుతూ భారతీయ మహిళల్లో సాధారణంగా కనిపించే క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ రెండవ అతి సాధారణ క్యాన్సర్ అని అన్నారు.రాష్ట్రంలో కూడా గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని,ఈ వ్యాధి మహిళల ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీయటంతో పాటు వారి కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తుందన్నారు.మలక్ పేట యశోద ఆసుపత్రిలో అత్యంత అధునాతనమైన రేడియేషన్ థెరపీ పద్ధతులను ఉపయోగించి అనేకమంది గర్భాశయ క్యాన్సర్ రోగుల ప్రాణాలు కాపాడుతున్నట్లు తెలిపారు.2018 నుండి 2022 సంవత్సరాల మధ్య కాలంలో పలు కారణాలతో సూర్యాపేటకు చెందిన ఐదుగురు రోగులు తమ ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు.వివిధ విధానాల్లో వారికి సమగ్రంగా పరీక్షలు చేయగా ఆ ఐదుగురు రోగులకు గర్భాశయ స్క్వామస్ సెల్ కార్సినిమాగా నిర్ధారణ అయినట్లు చెప్పారు.వారిలో ప్రతి ఒక్కరికి ఐదు నుండి ఆరు వారాలు ఆధునాతన రేడియేషన్ థెరపీ,వారానికొకసారి కీమో థెరపీ,మూడు వారాల బ్రాకీ థెరపీలతో కూడిన ప్రత్యేక చికిత్సను అందించడం జరిగిందన్నారు.సూర్యాపేట ప్రాంతానికి చెందిన ఈ ఐదుగురు భిక్షమమ్మ,మైసమ్మ,మంగమ్మ,విజయలక్ష్మి,నరసమ్మ పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉండటం విశేషమని అన్నారు.వీరందరికి యశోద హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిస్థాయిలో ఉచిత చికిత్సను అందించామన్నారు.చికిత్స చేయించుకున్న ఐదారు సంవత్సరాల తర్వాత కూడా వారి ఆరోగ్యం పూర్తిస్థాయి నిలకడగా ఉందన్నారు.యశోద హాస్పిటల్ లోని అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగం దేశంలో మొట్టమొదటి సమర్థవంతమైన,ఆధునాతన చికిత్స సౌకర్యాలు కలిగిన విభాగమని తెలిపారు.ఎంఆర్ లికాన్ వంటి అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.అనంతరం ఆ హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ తమ ఆసుపత్రి నందు అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.నిపుణులైన యశోద వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టమైన వ్యాధులకు కూడా చికిత్స అందించడం జరుగుతుందన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా తాము అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మణ్ శ్రీకాంత్,సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్,సీనియర్ ఎగ్జిక్యూటివ్ రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు వృధా కాదు








**కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి):** కోదాడలోని కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం నాడు అహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి తొలి పలుకులు తెలుగు అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు పలుకగా, సభకు అధ్యక్షతను కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రమణారెడ్డి వహించారు. ముఖ్య అతిథిగా కోదాడ (డి.ఎస్.పి) ఎం. శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముందుగా కొండపల్లి రాఘవమ్మ రంగారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి విద్యార్థులను ఉద్దేశించి డి.ఎస్పి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.కష్టపడి చదివిన చదువు వృధా కాదని, జీవితంలో తలెత్తుకొని స్థిరపడేలా చేస్తుందని, అందుకే ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. చదవడంలో క్రమశిక్షణ కలిగిన సైనికుల మాదిరిగా విద్యార్థులు ప్రస్థానం కొనసాగిస్తే తల్లిదండ్రులు కూడా ఆనందిస్తారని, పాఠాలు బోధించిన గురువులు సంతోషిస్తారని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజంలో మంచి పౌరుడుగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సెల్ ఫోన్ ను విద్యార్థులు మంచి మార్గానికి ఉపయోగించి, చెడు మార్గానికి దూరంగా ఉంచాలని, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా చదివి ప్రయోజకులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల బదిలీపై వెళ్లిన లైబ్రేరియన్ ఎం. ప్రభాకర్ రెడ్డిని, యూ. డి. సి అన్వేష్ నీ, కొత్తగా వచ్చిన జ్యోతిలక్ష్మి నీ,సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఆర్. పిచ్చి రెడ్డి, జి. యాదగిరి, పి.రాజేష్, ఎం.రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి. వెంకన్న, జి. నాగరాజు, పి.తిరుమల, ఎస్.గోపికృష్ణ, ఈ.నరసింహారెడ్డి,ఎస్.కే.ముస్తఫా,ఈ. సైదులు, ఎస్. కే.ఆరిఫ్,ఎన్. రాంబాబు,కే. శాంతయ్య,కే. జ్యోతిలక్ష్మి,ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటాచారి, టి. మమత, డి.ఎస్.రావు మొదలగువారు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఉపాధి కల్పించాలని చండూర్ ఆర్డీవోకు వినతి

**- లక్ష్మణాపురం భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి**





**నాంపల్లి, ఫిబ్రవరి,25(ప్రజా జ్యోతి):**కిష్టరాయిని పల్లి ప్రాజెక్టు కింద ముంపుకు గురైన నాంపల్లి మండలం లక్ష్మణాపురం గ్రామస్తులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ అందేలా చూడాలని మంగళవారం చండూర్ ఆర్డీవో శ్రీమతి శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణాపురం భూ నిర్వాసితులకు ప్రాజెక్టు కింద ఇళ్ల స్థలాలు, పొలాలు ముంపుకు గురైన బాధితులకు గతంలో రూ.12లక్షల 61 వేలు ఇస్తామని చెప్పి, రూ.7లక్షల 61వేలు మాత్రమే ఇచ్చారని, మిగతా రూ.5లక్షలు ప్రతి కుటుంబానికి అందేలా చూడాలన్నారు. 2017 నోటిఫికేషన్ వేసి ఆ రోజుకి 18 సంవత్సరాలు నిండి ఉన్న కొంతమందికి మాత్రమే ప్యాకేజీ పరిహారం అందజేసినారు. కావున 2025 సంవత్సరం వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఇంటి ముందు ఉన్న కాలి స్థలాలకు కొంతమందికి మాత్రమే గజానికి 50 రూపాయలు చెల్లించినారు. మరి కొంతమందికి అసలే చెల్లించలేదు. మార్కెట్ విలువ ప్రకారం 2013 ఉపాధి హామీ చట్టం ప్రకారం ఇవ్వాలి. ఇండ్ల సర్వేలో మిస్ అయినటువంటి వాటిని గుర్తించి వారందరికి ప్యాకేజీ అందజేయాలి. సర్వే నెంబర్ 327లో ఉన్న ప్రభుత్వ భూమికి నష్టపరిహారం ఇవ్వాలి. 2017 నుంచి 2020 సంవత్సరం వరకు మధ్యలో చనిపోయిన భూ నిర్వాసితుల వారసులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ప్లాటు ఇవ్వాలి. మేము భూములు సర్వం కోల్పోయినందున 2013 పునరావాస చట్ట ప్రకారం ఉపాధి కల్పించాలని,ఉపాధి అవకాశాలు ఉన్న చింతపల్లి మండలం మదనాపురం గ్రామం దేవదాయ శాఖ భూమిలో 350 గజాల నివాస స్థలం ప్లాట్లు ఇచ్చి అన్ని రకాల సౌకర్యాలతో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించి ఇవ్వాలని నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గూగులోత్ దేవసింగ్ , భూ నిర్వాసితులు, తదితరులు ఉన్నారు.

# ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు

**- తాయిలాలను తిరస్కరించాలి**

**- ఉపాధ్యాయ, అధ్యాపకులకు టిఎస్ యుటిఎఫ్ పిలుపు**





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు నల్లగొండ జిల్లా ప్రాంత ఉపాధ్యాయులకు రూ 2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంపారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ 1000, ఖమ్మంలో రూ 2000, మహబూబబాద్ జిల్లాలో రూ 5000 పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ 2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నాము.పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలా డబ్బుతో ఓట్లను కొనే అభ్యర్థులకు మేధావి వర్గమైన ఉపాధ్యాయులు తగిన విధంగా బుద్ధి చెప్పాలని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలని నల్లగొండ జిల్లా కమిటీ కోరుతుంది.

# రైస్ మిల్లర్స్.. మీ స్పందనకు అభినందనం

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- విద్యార్థులు,నిరుద్యోగులకు చేయూత అందించేందుకు ముందుకు వచ్చిన రైస్ మిల్లర్స్**




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25,( ప్రజాజ్యోతి ):** సామాజిక బాధ్యతతో విద్యార్థులకు, నిరుద్యోగులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు, పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు రైస్ మిల్లర్స్ అభినందనీయులని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో స్టార్ హాస్పిటల్స్ రైస్ మిల్లర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ప్రసిద్ధిగాంచిన మిర్యాలగూడ నియోజకవర్గంలో రైస్ మిల్లర్స్ కేవలం వ్యాపార దృక్పథమే కాకుండా సేవాభావాన్ని పెంపొందించడం అభినందనీయవన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని గ్రంథాలయంలో ఉద్యోగుల కోసం ప్రిపేర్ అవుతున్న యువతలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని. వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని కోరిందే తడవుగా మిల్లర్స్ స్పందించి మూడు నెలల పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు సుమ కథ వ్యక్తం చేయటం అభినందనీయమన్నారు. దీనితోపాటు ప్రముఖ కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ సంప్రదించి వేలాది రూపాయల ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్షలను ఉచితంగా ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష ఉపాధ్యక్షులు గౌరు శ్రీనివాస్, గంట సంతోష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ, గుడిపాటి నవీన్, రేపాల మధుసూదన్ చిల్లంచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు

**- ప్రతిభ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : సిఐ రాజశేఖర్ రెడ్డి**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించవచ్చు అని నల్లగొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 2 నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రంని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు ధర్నాలు, ఆందోళనలు, బందు లు కాకుండా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టే కామన్ ఎగ్జామ్ ను పెట్టడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇప్పటివరకు ఎంత చదివాము, ఇంకా ఎంత కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరెందుకు కృషి చేయాలనే విషయం ఇలాంటి ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవడం వల్ల లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే పదో తరగతి విద్యార్థుల కామన్ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలవాలంటే బాగా చదివి ఉన్నత స్థానంలో ఎదిగినప్పుడే విద్యార్థులు చదివిన చదువుకు ఫలితం ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరీక్షకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు హాజరై జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను విజయవంతం చేయాలని కొరారు. ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ని అభినందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసెందుకు ఈ పరీక్షను ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థులు 30 రూపాయల ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ సైఫ్, మారుపాక కిరణ్, స్పందన, సిరి, సాయి, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**అనంతగిరి పిబ్రవరి 25( ప్రజా జ్యోతి)** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చిన్ననాటి మిత్రుడు శాంతినగర్ గ్రామానికి చెందిన పూసపాటి వీర నరసింహారెడ్డి కొద్ది రోజుల క్రితం మృతి చెందినట్లు తెలిపారు. ఆ విషయం తెలుసుకున్న గాదరి కిషోర్ కుమార్ మంగళవారం వీర నరసింహారెడ్డి స్వగృహానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్ననాటి జ్ఞాపకాలను నివృతి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు పందిరి వీరయ్య, అయితబోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అఫ్జల్ ,మట్టపల్లి పుల్లయ్య గౌడ్ ,మాజీ ఎంపీటీసీ మట్టపల్లి సంధ్యా సైదులు, ఎస్టీస్ సెల్ అధ్యక్షుడు భూక్యా బోస్,బెల్లంకొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు సక్రమంగా నిర్వహించాలి

**- గరిడేపల్లి నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో సరోజ**



**గరిడేపల్లి,ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నర్సరీని ఎంపీడీవో సరోజ మంగళవారం తనిఖీ చేశారు. నర్సరీలోని మొక్కల ఎదుగుదల ను చూస్తూ, ఎప్పటికప్పుడు కలుపు తీస్తూ, షైన్ నెట్ సక్రమంగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడ ుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సరీలలో ప్రజలకు అవసరమైన మొక్కలను ఇప్పటి నుండే పెంచుతు, వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా మొక్కలను పెంచాలని ఉపాధి సిబ్బందికి తెలిపారు.నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గరిడేపల్లి నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీ లో ఏపీవో రాయికింది సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత,వాచర్ కానుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**వలిగొండ,ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి ) :** ఈ నెల 27 న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భముగా స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించి రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సుచించారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుని సన్మానించిన మండల నాయకులు






**అడ్డగూడూర్ ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నకైనా నిమ్మనగోటి జోజి ని మండల ప్రముఖులు,కుమ్మరి సంఘము నాయకులు, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ మాజీ సర్పంచ్, చిప్పలపల్లి బాలు కోపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వేముల భిక్షం మాజీ ఉపసర్పంచ్ గూడ శీను తోట వెంకన్న చిత్తలూరి చంద్రమౌళి శీల లింగయ్య గోనుగంటి మహేష్, లతో పాటుగా కుమ్మరి సంఘమ్ జిల్లా నాయకులు కృష్ణ, ఆంజనేయులు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## జే వై జి ఫౌండేషన్ చైర్మన్ జడల యషిల్ గౌడ్

**- పేదవాడి చిరునవ్వే లక్ష్యంగా ముందుకు**



**భువనగిరి,ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)** ప్రార్థించే,పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న' అన్న విశ్వమాత మదర్ థెరిస్సా,మాటలే ఆయనకు స్ఫూర్తి.సవ రాజం మనకు ఏమి ఇచ్చింది అనకుండాఆ సమాజానికి మనమేమి ఇచ్చాం అనుకునే మనస్తత్వం జే వై జి ఫౌండేషన్ చైర్మన్ జడల యషిల్ గౌడ్ ది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను,ప్రోత్సహిస్తూ నిత్యం వారికి తమ వంతు సాయం అందిస్తూ విద్యార్థుల, పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతు నిరుపేద కుటుంబాలకు,ఆర్థిక సాయం అందిస్తూ,సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జడల యశీల్ గౌడ్ ఈ సంస్థ ద్వారా గత,5 సంవత్సరాలుగా పలు సామాజిక,సేవా కార్యక్రమాలు చేపట్టారు.భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచిస్తూ పేద వారిని ఆదుకోవడమే తమ ఏకైక లక్ష్మమని ముందుకు సాగుతున్నారు.

## ఘనంగా ఇరుముడి మహోత్సవ వేడుకలు




**మునగాల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):-**మునగాలమండలంలో తాడ్వాయి గ్రామంలో గురప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శివ స్వాముల ఇరుముడి మహోత్సవ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య రాంబాయమ్మ దంపతులు పాల్గొన్నారు.ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కొరారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్యావుల సైదులు, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి, గిరిజన శక్తి మండల అధ్యక్షుడు మళోత్ మహేష్,లొడంగి శంకర్, మహేష్,శివ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి 'సస్పెన్షన్' వేటు

**గుర్రంపోడు తాసిల్దార్ కిరణ్ కుమార్ సస్పెన్షన్**

**సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయన్న కలెక్టర్**

**ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని ఆదేశం**

**ఆదేశాలు బేఖాతరు చేయడం వల్లే సస్పెన్షన్ నిర్ణయం**




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకుగాను సెలవుల్లో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులను జారీ చేశారు. గుర్రంపోడ్ తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గత నెల 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ సెలవును మంజూరు చేశారు. అయితే సెలవు ముగిసిన అనంతరం జనవరి 17న విధులలో చేరవలసి ఉండగా, కిరణ్ కుమార్ విధులలో చేరకుండా సెలవును జనవరి 31 వరకు పొడిగించారు. ఆ తదుపరి మరోసారి ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు సెలవును పొడగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కింద లబ్ధిదారుల ఎంపికతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ కు సెలవును మంజూరు చేయలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలో చేరాలని కోరడంతో పాటు, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను వివరణ ఇవ్వాలని కోరుతూ జి.కిరణ్ కుమార్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఫిబ్రవరి 25 వరకు కిరణ్ కుమార్ విధులలో చేరకపోవడమే కాకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో సెలవులో ఉన్న గుర్రంపొడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సస్పెన్షన్ కాలంలో సెలవు పై ఉన్న తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



**మునగాల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):-** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వివిధ ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండారు నాగరాజు అన్నారు. మంగళవారం బరాఖత్ గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం సంక్షేమంతో పాటు విద్యారంగా పటిష్టతకై నెలకొన్న వ్యవస్థ వల్ల మన వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గంలో 2007 లో, 2013 లో, 2019 లో ఎన్నికలు జరిగాయాన్నారు.మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయని మరి ఈ మూడు సార్లు అనగా 18 సంవత్సరాలలో ఒక్కటంటే ఒక ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలు నెరవేర్చబడ్డాయని ఆలోచించాల్సిన అవసరత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ఎవరైనా ఓటు వేసేటప్పుడు నేను వేసే ఓటు ద్వారా ఎన్నిక కాబడే వ్యక్తి నాకైనా ఉపయోగపడాలి లేదా నేను పనిచేసే వ్యవస్థ కైనా ఉపయోగపడాలని అనుకుంటాడు కానీ ఈ మూడు సార్లు మనం వేసిన ఓటు అలా మనకు ఏమైనా ఉపయోగించబడ్డదని ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. గెలిచిన వారి హోదా వారి ఆస్తులు సంపాదనకు ఉపయోగ పడ్డదా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతరం పోరాడుతున్నటువంటి వ్యక్తి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుంటే ఉపాధ్యాయ వ్యవస్థ బాగుపడుతుందని అన్నారు. సమావేశంలో గణేష్, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవ వేడుకలు

**రామన్నపేట ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి.** రామన్నపేట మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరి పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తమ ప్రతిభను కనబరిచారు .ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు వాజిద తబస్సుమ్, ఉపాధ్యాయురాలు మెహరాజ్ ఫాతిమా, బహుమతులను ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా రఫియా, మండల విద్యాధికారిగా అబ్దుల్ రెహమాన్, ప్రధానోపాధ్యాయురాలిగా ఆతిఫా లు , అనస్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.



## స్వస్తి వాచనంతో చల్లూరు శివాలయ ఉత్సవాలు హోమంతో ప్రారంభం.

**రాజపేట, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని మహిమాన్విత అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతీ దేవాలయం లో మంగళవారం స్వస్తి వాచనంతో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత పుణ్య దంపతులతో పాటు పలువురు ఈ పూజల్లో పాల్గొన్నారు. విగ్నేశ్వర పూజ పుణ్యహవాచనం, హోమం లఘు పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్గాల వసంతా తిరుపతిరెడ్డిల సహకారంతో లయ మౌని బృందంతే సాంస్కృతక కార్యక్రమాలు నిర్వహించారు.



# అట్టహాసంగా మునగాల విజ్ఞాన మహోత్సవం





**మునగాల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):–** విద్యార్థులు అన్వేషణ ద్వారా తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా, మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం నేతృత్వంలో నిర్వహించిన “మునగాల విజ్ఞానోత్సవం” కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ప్రయోగపూర్వకంగా స్వయంగా తెలుసుకున్న విషయాలు పూర్తి విజ్ఞానాన్ని అందిస్తాయని ఆయన అన్నారు.మండల విద్యాశాఖ సౌజన్యంతో, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం భాగస్వామ్యంతో ఆద్యంతం అట్టహాసంగా నిర్వహించిన ఈ సైన్స్ దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన చిన్నారులు 76 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారని సైన్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్ తో పాటు నృత్యరూపకాలు కూడా అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశ్రాంత మండల విద్యాధికారి కీర్తిశేషులు గంధం నర్సయ్య గారి విజ్ఞాన ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ మండల విద్యాధికారులు గుండు సైదులు, ఓరుగంటి రవి తో పాటు మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసరెడ్డి, టి.లక్ష్మి నరసింహారావు, ప్రిన్సిపల్ బోర సైదయ్య గౌడ్ లను, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాస్, ఎండి యాకుబ్ అలీ, శ్రీనివాసరావు , గోవర్ధన్, జ్యోతి,




ఫిజికల్ డైరెక్టర్ ఆజం అలీ తదితరులను అబ్దుల్ కలామ్ సైన్స్ ఫోరం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ విజ్ఞాన ఉత్సవంలో చక్కని ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయులు వల్లపట్ల దయానంద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ సైన్సు గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



**నకిరేకల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6:30 గంటలకు మూలవిరాట్కు అభిషేకము, మామిడి తోరణాలు, చలువ పందిర్లు, తర్వాత కలశస్థాపన రుద్ర హోమము మంత్రపుష్పము నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత వైభవపేతముగా ఆలయ పూజారి జిగురు లక్ష్మి నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కందాల ప్రవీణ రత్నారెడ్డి, కొండ వెంకన్న గౌడ్, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, గీతా మందిర, సభ్యులు మంచుకొండ సోమయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, సత్యసాయి, అధ్యక్షులు గర్రె శ్రీనివాస్, కోటగిరి శ్రీనివాస్, శంకర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. నేడు మహా శివరాత్రి సందర్భంగా ఉదయం 6 గంటలకు మూలవిరాట్ కు అభిషేక కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొంటున్నారని తెలిపారు.

# న్యూ విజన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**నకిరేకల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని సాహితీ నగర్ న్యూ విజన్ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నామని ప్రిన్సిపల్ బి. అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా పి. కీర్తన, నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎస్. శ్రావణి, ప్రధానమంత్రిగా పి. వైష్ణవి, గవర్నర్ గా ఎన్. జాహ్నవి, డీఈఓ గా ఎం. పూజిత, ఎంఈఓ గా టి. స్నిగ్ధ, ఎక్స్ ఎమ్మెల్యే గా జి. హారిక, పాఠశాల ప్రిన్సిపాల్ గా కే. మహేశ్వరి, పాఠశాల డైరెక్టర్లుగా సిహెచ్. దీపిక కుమారి, పి. అనూష, ఎం. వర్షిని, ప్రెసిడెంట్ గా అంజన సౌమ్య, వివిధ రకాల పాత్రలను పోషించారు. అలాగే జిల్లా కలెక్టర్ గా ఎం. జీవన, డిప్యూటీ సీఎం గా డి. హాసిని, ఎక్స్ సీఎంగా వై. అక్షయ, అనేక రకాలైన అధికారులు గా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయులుగా అలరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



డైరెక్టర్స్ బి. అశోక్ కుమార్, కే. లింగయ్య, ఎం. రాంబాబు, కే. రంజిత్ రెడ్డి, టి. కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.2

# రాజపేట హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.

**రాజపేట, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఈ అక్షయ, డీఈఓగా కీర్తన, ప్రధాని గా శ్రీజ, ముఖ్యమంత్రి గా సంతోష్, కలెక్టరుగా శ్రావణి, ఎమ్మెల్యేలుగా సతీష్ పావనీయులు మినిస్టర్ గా సంజయ్ రెడ్డి, ప్రేమ్ కుమార్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేసారు.



# నేటి శివరాత్రి మహోత్సవానికి ముస్తాబైన రాజరాజేశ్వరి దేవాలయం



**దామరచర్ల,ఫిబ్రవరి 25, ( ప్రజా జ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వీర్లాపాలెం లోని శ్రీ గంగా, పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామీ దేవస్థానం శోభను సంతరించుకుంది. ఉదయం 6 గంటలకు అభిషేకాలు, రాత్రి 7 గంటలకు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

# వాటర్ పైప్ లైన్ కు మరమ్మతులు




**నకిరేకల్ ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)** పట్టణంలోని చీమల గడ్డ ఐదవ వార్డు లో మంగళవారం సీసీ రోడ్డు బ్రేకింగ్ చేసి అమృత్ వాటర్ పైప్ లైన్ వేయడం జరిగింది. వాటర్ పైప్ లైన్ ను మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వంటపాక సోమలక్ష్మి వెంకన్న వంటేపాక శ్రీకాంత్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఇంజ నరేష్ 5వేల ఆర్థిక సహాయం



**రాజపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలంలోని కాల్వపల్లి లో ఇంజ యాదగిరి అనారోగ్యం తో మరణించగా ఆ కుటుంబానికి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ అంత్యక్రియల నిమిత్తం మంగళవారం 5,000 రుపాయల ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య ఇంజ ఎల్లయ్య, చేర్యాల లక్ష్మయ్య ,ఇంజ కృష్ణ , ఇంజ దాస్ ,ఇంజ గణేష్ ,ఇంజ బాల్ రామ్ ,చేర్యాల నరేష్ కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్ బూడిద భాస్కర్ చేర్యాల వినోద్ కుమార్ ఇంజ కుమార్ ఇంజ కర్ణకర్ ఇంజ వినయ్ ఇంజ ఏసు చేర్యాల నరేష్ ఇంజ స్వామి వేల్పుల జయంత్ ఇంజ కార్తీక్ ఇంజ పవన్ కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారులి

# శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన చౌటపల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం



**మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఘనంగా ముస్తాబు చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం గ్రామ సేవా మహోత్సవం మరియు భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆలయ ఈవో శంబిరెడ్డి తెలిపారు.

## విద్యా రంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి

**- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)**:పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించేలా అసెంబ్లీలో చర్చించాలని మరియు విద్యారంగ సమస్యలపై మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి పి.డి.ఎస్.యు నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వరంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో పేద విద్యార్థులకు రావలసిన పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లు దాదాపు 8 వేల కోట్లు రూపాయలు ఉన్నాయని.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఒక్కసారి కూడా విడుదల చేయలేదన్నారు.దీనివల్ల లక్షలాదిమంది నిరుపేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు లేక మౌలిక సదుపాయాలు తదితర అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు.కనీసం మరుగుదొడ్లు,మధ్యాహ్న భోజనం,స్వీపర్లు కూడా సరిగా లేని పరిస్థితి దాపురించిందన్నారు.ఇవన్నీ పూర్తి చేయాలంటే విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని.అందుకు గాను రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రభుత్వం ఇచ్చినట్టు 20 శాతం నిధులు కేటాయించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు,నాయకులు అందడి శ్రీధర్,కిరణ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు

**- ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 163 బిఎన్ఎస్ఎస్ (144**
**- సెక్షన్) అమలు 48 గంటలు సైలెంట్ పిరియడ్**
**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**




**నల్గొండ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27 న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 25-02-2025 సాయంత్రం 4 గంటల నుండి తేది 27-05-2025 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో యం.ఎల్.సి ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టి.యస్.యస్.పి సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వీరందరూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు విధులు నిర్వహించనున్నారు అన్నారు.జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు,ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు.వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని,లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీ ల వారు తేది 25-02-2025 సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఎస్పి అన్నారు.

# పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు**

**ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27 న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు అనగా మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గురువారం పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టియస్యస్పి సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీరందరూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు విధులు నిర్వహించనున్నారని పేర్కొన్నారు.
జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్ %దీచీూా% (144) సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని స్పష్టం చేశారు. పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని సూచించారు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని, లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీ ల వారు వెంటనే ఖాళీ చేసి వెళ్లిపోవాలని సూచించారు.

# మఠంపల్లి ఎంపీడీవో, ఎంపీవో సస్పెండ్....!

**పంచాయతీ కార్యదర్శి డి పి ఓ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు.**



**మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం ఎంపీడీవో బాణాల శ్రీనివాస్,ఎంపీఓ నరేష్, క్రింది తండ గ్రామపంచాయతీ కార్యదర్శి బాల సైదులును సస్పెండ్ చేశారు.అలాగే అక్కడ ప్రస్తుతం పని చేస్తున్న గ్రామ కార్యదర్శి నీ డిపిఓ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు.మఠంపల్లి మండలం చెన్నై పాలెం మరియు కింది తండ లో ఓటరు జాబితాలో అధికారులు వార్డులు సక్రమంగా ఎంపిక చేయలేదని అలాగే పై తండాకు సంబంధించిన కొన్ని ఓట్లు కింది తండా గ్రామంలో చేర్చారని కింది తండా గ్రామానికి చెందిన బాబురావు అనే వ్యక్తి ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఓటర్ జాబితాను పరిశీలించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎంపీడీవో, ఎంపీవో,గ్రామపంచాయతీ కార్యదర్శి అంతా మంచిగానే ఉందని అధికారులకు రిపోర్ట్ చేసి అలాగే ఓటర్ల జాబితా ఎంపిక చేయడంతో మళ్ళీ ఆ గ్రామానికి చెందిన బాబురావు అనే వ్యక్తి ఓటర్ల జాబితాను మార్పు చేయకుండా అలాగే ఫైనల్ లిస్ట్ చేశారని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయగా దీన్ని పరిగణలోకి తీసుకున్న ఎన్నికల కమిషనర్ సీరియస్ గా తీసుకుని విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు ఆదేశించడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మఠంపల్లి మండలం ఎంపీడీవో,ఎంపీవో,గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఘనంగా గ్రీన్ గ్రోవ్ పాఠశాల 11వ వార్షికోత్సవం

**- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**
**- ఉన్నంత శిఖాలు అధిరోహించాలంటే విద్యే ఆయుధం**
**- లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంఈఓ గురువా రావు**






**చౌటుప్పల్ ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి ) :** చౌటుప్పల్ ఎస్ఎం రెడ్డి గార్డెన్లో గ్రీన్ గ్రోవ్ పాఠశాల 11వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మి కాంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ధర్మ జాగరణ షా సంయోజక్, చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువ రావు, సినీ సీరియల్ కళాకారుని రాగిణి,సినిమా కళాకారుడు వేణు శ్రావణ్, అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారుడు బండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.విద్యార్థులు చేసిన నృత్యప్రద ర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా లక్ష్మీ కాంత్ రెడ్డి, ఎంఈఓ గురువా రెడ్డిలు మాట్లాడుతూ... విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణ తో ఉండాలన్నారు.అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారావాణి మాట్లాడుతూ విద్యార్థినులు తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలనా న్నరు.ప్రాశ్చాత్య సంస్కృతులు,భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడుకుంటూ తల్లిదండ్రులు మెలగాలన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని పేర్కొన్నారు.రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రోవ్ పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారుల ఒత్తిడితో రైతు ఆత్మహత్యాయత్నం..!

**గుర్రంపోడు మండలం తేనేపల్లి తండాలో ఘటన**
**అపస్మారక స్థితిలో ఉన్న రైతుని ఆసుపత్రికి తరలించిన గ్రామస్తులు**

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

బ్యాంకు అధికారుల బెదిరింపులతో రైతు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం గుర్రంపోడు మండలం తేనేపల్లి తండాలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తేనెపల్లి తండాకు చెందిన వడిత్య జవహర్ లాల్ గుర్రంపోడు మండల కేంద్రంలోని ఎన్డిసిసిబి బ్యాంకులో మార్ట్ గేజ్ లోన్ తీసుకున్నాడు.అతను రెండు వాయిదాలు చెల్లించలేదు. దీంతో బ్యాంకు అధికారులు నిత్యం బెదిరి ంపుల ఓకు దిగుతున్నారని, మంగళవారం అసిస్టెంట్ మేనేజ ర్ ఉదయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ వచ్చి నోటీసులు ఇస్తూ నానా హడావుడి చేసి రైతు భూమిని వేలం వేస్తామని బెదిరింపులకు పాల్పడడంతో అవమానం భరించలేక ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో గ్రామస్తులు జవహర్ లాల్ ను హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనర ల్ ఆస్పత్రికి తరలించారు. ఇదే విషయమై అసిస్టెంట్ మేనే జర్ ఉదయ్ కుమార్ ని వివరణ కోరగా మేము మొండి బక ాయి అవ్వడంతో నోటీసులు ఇవ్వడానికి వెళ్ళామే తప్ప రైతు పై ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని ఆయన తెలిపారు.